ఆదాయ మార్గాల అన్వేషణలో ఆర్టీసీ

- బస్టాండ్లలో షాపులు, పార్కింగ్‌ల కోసం టెండర్లు
- ఖాళీ భూముల లీజుకు దరఖాస్తులు
- టెండర్ల దాఖలుకు మార్చి 15 తుది గడువు

హైదరాబాద్, ఫిబ్రవరి 18 (నమస్తే తెలంగాణ): టీఎస్ఆర్టీసీ ఆదాయ మార్గాల అన్వేషణలో పడింది. దీనికోసం కీలక నిర్ణయం తీసుకున్నది. ఆర్టీసీ బస్టాండ్లలో ఉన్న స్థలాలను లీజుకు ఇచ్చేందుకు సంస్థ సిద్ధమైంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని హైదరాబాద్, సికింద్రాబాద్ రీజయన్ల పరిధిలో ఉన్న జేబీఎస్, సికింద్రాబాద్ బస్టాండ్లలోని స్థలాలు, స్టాళ్లు, దుకాణాలను లీజుకు ఇచ్చేందుకు ఆర్టీసీ యాజమాన్యం వేర్వేరుగా ఇప్పటికే టెండర్ నోటిఫికేషన్లు విడుదల చేసింది. ఎంజీబీఎస్, కోఠి బస్టాండ్లలో కూడా గతంలోనే టెండర్లను పిలిచినా, మళ్లీ దరఖాస్తులను ఆహ్వానించారు. హైదరాబాద్, సికింద్రాబాద్ పరిధిలోని కాచిగూడ, మేడ్చల్, శామీర్‌పేట, హకీంపేట వంటి ప్రధాన ప్రదేశాల్లో అందుబాటులో ఉన్న భూములను అద్దెకు ఇచ్చేందుకూ సంస్థ సిద్ధమైంది. ఆ భూముల్లో అన్నిరకాల దుకాణాలు, హోటళ్లు, ఫుడ్ స్టాళ్లు, పార్కింగ్, లాజిస్టిక్స్ (కార్గో పార్సిల్ సేవలు), డార్మెటరీ, ఆటోమొబైల్ సర్వీస్ సెంటర్లు, షోరూమ్‌లు, ఇన్ సిటీ వేర్ హౌజ్‌లు ఏర్పాటు చేయాలనే ఆసక్తి ఉన్నవారి నుంచి దరఖాస్తులను కోరుతున్నది. టెండర్ ప్రక్రియ, దరఖాస్తుకు సంబంధించిన మరిన్ని వివరాల కోసం ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 వరకు ఆర్టీసీ డిప్యూటీ చీఫ్ పర్సనల్ మేనేజర్‌ను 9959224433 నంబర్‌లో సంప్రదించాలని సంస్థ పేర్కొన్నది. ఆసక్తి గల వారు ఆన్‌లైన్‌లో ఈ -టెండర్లను దాఖలు చేయడానికి మార్చి 15వరకు గడువు నిర్ణయించారు.

ఆర్టీసీ లీజుకు ఇవ్వనున్న భూములు

ప్రాంతం	విస్తీర్ణం (ఎకరాల్లో)
కాచిగూడ	4.14
మేడ్చల్	2.83
శామీర్‌పేట	3.26
హకీంపేట	2.91
రషీద్‌గూడ- 1	4.75
రషీద్‌గూడ- 2	6.03
తుర్కయాంజల్-1	5.74
తుర్కయాంజల్-2	6.23

నకిలీ న్యూట్రిషన్ ట్యాబ్లెట్లు సీజ్

విటెన్సీ క్యాప్సూల్స్ పేరుతో విక్రయం

హైదరాబాద్, ఫిబ్రవరి 18 (నమస్తేతెలంగాణ): మార్కెట్‌లో అమ్ముతున్న నకిలీ న్యూట్రిషన్ ట్యాబ్లెట్లను డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు సీజ్ చేశారు. కుత్బుల్లాపూర్‌లోని బషీరాబాద్‌లో ఉన్న శ్రీ బ్లూటెన్ ఫార్మసీలో తనిఖీలు చేయగా 'విటెన్సీ క్యాప్సూల్స్' లభ్యమయ్యాయని చెప్పారు. వీటిని హైదరాబాద్ మలక్‌పేటలోని యాక్సెంటిక్ హెల్త్‌కేర్ సంస్థ మార్కెటింగ్ చేస్తున్నట్టు గుర్తించామని చెప్పారు. ఈ ట్యాబ్లెట్లకు లైసెన్స్ లేదని, అపరిశుభ్ర వాతావరణంలో తయారు చేస్తున్నట్టు గుర్తించి స్టాక్‌ను సీజ్ చేశామని తెలిపారు. ఉప్పల్ మండలం న్యూ నాగోల్‌లో సంతోష్ అనే వ్యక్తి అనుమతి లేకుండా మందులను నిల్వ చేసిన గోదామును సీజ్ చేశామని చెప్పారు.

2008 డీఎస్సీ అభ్యర్థులను ఎస్జీటీలుగా నియమించాలి

- సీఎంకు సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ లేఖ

హైదరాబాద్, ఫిబ్రవరి 18 (నమస్తే తెలంగాణ): 2008-డీఎస్సీ మెరిట్ అభ్యర్థులను మానవతా దృక్పథంతో ఎస్జీటీలుగా నియమించాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ఆదివారం సీఎం రేవంత్‌రెడ్డికి ఆయన లేఖ రాశారు. 2008-డీఎస్సీ మెరిట్ అభ్యర్థులు ఉద్యోగాల కొరకు సుదీర్ఘకాలంగా ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఏపీలో అదే అభ్యర్థులకు ఉద్యోగ నియామకాలు చేపట్టారని పేర్కొన్నారు. వీరిలో కొందరికి ఇప్పటికే వయోపరిమితి కూడా దాటిపోయిందని, దాదాపు 1,815 మంది మెరిట్ జాబితాలో ఉండి ఉద్యోగాలు పొందలేకపోయారని తెలిపారు. సెకండరీ గ్రేడ్ టీచర్లుగా నియమించాలని హైకోర్టు కూడా మధ్యంతర తీర్పును ఇచ్చిందని గుర్తు చేశారు.

ఫీజులు, స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల చేయాలి

- ఏఐఎస్ఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కసిరెడ్డి, లక్ష్మణ్

హైదరాబాద్, ఫిబ్రవరి 18 (నమస్తే తెలంగాణ): విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌సిప్ బకాయిలను సకాలంలో విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠారెడ్డి, ప్రధాన కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2022-23, 2023-24 విద్యాసంవత్సరాలకు సంబంధించి రూ.5,500 కోట్లకు పైగా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నాయని తెలిపారు. నిరుడి ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల కాకపోవడంతో కోర్సులు పూర్తయిన విద్యార్థులు సర్టిఫికెట్ల కోసం నానా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారి తల్లిదండ్రులు అప్పులు చేసి ఫీజులు చెల్లించాల్సిన దుస్థితి నెలకొన్నదని తెలిపారు. ఈ విద్యాసంవత్సరం కూడా రెండు నెలల్లో పూర్తికావస్తున్న నేపథ్యంలో వెంటనే ఆయా బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు.

'గురుకులాల్లో త్వరలో ప్రమోషన్లు, బదిలీలు'

హైదరాబాద్, ఫిబ్రవరి 18 (నమస్తే తెలంగాణ): గురుకులాల్లో కొత్తగా చేరే అభ్యర్థులకు పోస్టింగ్‌లు ఇవ్వడానికి ముందే సొసైటీలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ప్రమోషన్లు కల్పించి బదిలీలను చేపడతామని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల జేఏసీకి టీఎస్ డబ్ల్యూ, టీటీడబ్ల్యూ సంస్థల కార్యదర్శి సీతాలక్ష్మి హామీ ఇచ్చారు. గురుకులాల్లో ఇప్పటికే పనిచేస్తున్న ఉద్యోగులకు ప్రమోషన్లు, బదిలీల విషయమై జేఏసీ నేత మామిడి నారాయణ ఆధ్వర్యంలో కార్యదర్శితో చర్చించారు. సానుకూలంగా స్పందించిన కార్యదర్శి.. సీఎం ఆదేశాల మేరకు ప్రమోషన్లు, బదిలీలు చేపట్టేందుకు కృషి చేస్తామని, అందుకు ఉన్న అడ్డంకులను తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో జేఏసీ నేతలు డాక్టర్ మధుసూదన్, నర్సింహులుగౌడ్, గణేశ్, భిక్షంయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

24 వేల టీచర్ పోస్టులను భర్తీ చేయాలి

- జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కృష్ణయ్య
- మెగా డీఎస్సీపై సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ

హైదరాబాద్, ఫిబ్రవరి 18 (నమస్తే తెలంగాణ): మెగా డీఎస్సీ కింద 24 వేల టీచర్ పోస్టుల ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ విషయమై ఆయన.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఆదివారం ప్రత్యేకంగా లేఖ రాశారు. ప్రభుత్వం ఖాళీల విషయంలో అధికారులపై ఆధారపడకుండా మెగా డీఎస్సీ ప్రకటించక ముందే నిరుద్యోగ సంఘాలు, ఉద్యోగ సంఘాలతో చర్చించాలని, భర్తీ చేయాల్సిన ఖాళీ సంఖ్యను నిర్ణయించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గతంలో విద్యాశాఖ ద్వారా 5 వేల టీచర్ పోస్టులు భర్తీ అని ప్రకటించిందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో 25 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నట్టు పీఆర్‌సీ కమిటీ తన నివేదికలో రిపోర్టులో పేర్కొన్నదని, ఉపాధ్యాయ సంఘాలు కూడా అవే గణాంకాలు తెలుపుతున్నాయని గుర్తుచేశారు. 16 వేల మంది విద్యావలంటీర్లను రెండేండ్ల క్రితం నియమించారని, ఇప్పుడు కూడా 22 వేల మంది స్పెషల్ టీచర్ల నియామకానికి ఆర్థిక శాఖ 5 నెలల క్రితం ఆమోదం తెలిపిందని, ఖాళీలు లేకపోతే స్పెషల్ టీచర్లు ఎందుకని ప్రశ్నించారు. 10 వేల మంది సెకండరీ గ్రేడ్ టీచర్లకు ప్రమోషన్లు ఇస్తే మరో 10 వేల పోస్టులు వస్తాయని తెలిపారు.

మహిళలకు ఓరియంటేషన్ తరగతులు

హైదరాబాద్ సిటీబ్యూరో, ఫిబ్రవరి 18 (నమస్తే తెలంగాణ): పారిశ్రామిక రంగంలోకి అడుగుపెట్టాలని భావించే మహిళలకు వీ హబ్ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నది. ఔత్సాహిక మహిళలను ఆంత్రప్రెన్యూర్లుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన అవగాహన కల్పించడంతోపాటు, వారికి మార్కెట్ మెళకువలపై ఓరియంటేషన్ శిక్షణ ఇవ్వనున్నది. వన్ డే ఓరియంటేషన్ వేదిక ద్వారా ఏప్రిల్ 2న, జూలై 2 ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు ప్రారంభమయ్యాయని నిర్వాహకులు తెలిపారు. వివరాలకు వీ హబ్ wehub@telangana.gov.in లేదా +91 9392184664 సంప్రదించాలని పేర్కొన్నారు.

పంచాయతీ కార్యదర్శుల బదిలీలు చేపట్టాలి

హైదరాబాద్, ఫిబ్రవరి 18 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో రెండు సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకున్న పంచాయతీ కార్యదర్శులను బదిలీ చేయాలని రాష్ట్ర టీ పంచాయతీ కార్యదర్శుల ఫోరమ్ అధ్యక్షుడు చిలుక కరుణాకర్ డిమాండ్ చేశారు. ఈ విషయమై ఆయన ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఒకే గ్రామంలో చాలా సంవత్సరాలుగా పనిచేస్తుండటంతో ఎన్నికల సమయంలో ఇబ్బంది ఏర్పడుతుందని పేర్కొన్నారు. వెంటనే బదిలీలు చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వాలని కరుణాకర్ కోరారు.

ఇక్రిశాట్ అందుబాటులోకి తెచ్చిన రెయిన్ వాటర్ పిట్

బుందేల్‌ఖండ్‌లో నీటి ఎద్దడికి ఇక్రిశాట్ చెక్

పైలట్ ప్రాజెక్టుతో సత్ఫలితాలు • పలు గ్రామాల్లో భూగర్భ జలాలు వృద్ధి

హైదరాబాద్ సిటీబ్యూరో, ఫిబ్రవరి 18 (నమస్తే తెలంగాణ): ఉత్తరప్రదేశ్‌లో తీవ్రమైన నీటి ఎద్దడితో అల్లాడుతున్న బుందేల్‌ఖండ్ ప్రాంతం ఇక్రిశాట్ చొరవతో అనతికాలంలోనే ఆ సమస్య నుంచి గట్కెక్కింది. అక్కడి ప్రజల ఇబ్బందులను తొలగించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించిన ఇక్రిశాట్.. నీటి ఎద్దడి తీవ్రంగా ఉన్న లలిత్‌పూర్, సింగార్, సుట్టా గ్రామాల్లో పైలట్ ప్రాజెక్టును చేపట్టింది. ఆయా గ్రామస్తుల భాగస్వామ్యంతో తొలుత సహజ వనరుల నిర్వహణ, గ్రౌండ్ వాటర్ రీచార్జింగ్‌లపై దృష్టి సారించింది. హైడ్రాలజిస్టులతో కలిసి వాటర్ ఇంజినీరింగ్ ఇంటర్వెన్షన్ విధానాలను అమలు చేసింది. ఆయా గ్రామాల్లో 78 రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ పిట్స్‌ను ఏర్పాటు చేయించడంతోపాటు పంట పొలాల్లో బోర్‌వెల్స్‌ను రీచార్జ్ చేసేందుకు ప్రాధాన్యమిచ్చింది. ఈ చర్యలు సత్ఫలితాలను ఇవ్వడంతో ఆ ప్రాంతంలో భూగర్భ జలాలు కేవలం మూడేండ్లలోనే 2 నుంచి 10 మీటర్ల మేరకు వృద్ధి చెందడంతోపాటు పంట దిగుబడులు 20 నుంచి 80 శాతం మేరకు పెరిగినట్టు పరిశోధకులు గుర్తించారు.

'గాంజా శంకర్' సినిమా పేరు మార్చండి

- చిత్ర యూనిట్‌కు నార్కోటిక్ బ్యూరో నోటీసులు

హైదరాబాద్, ఫిబ్రవరి 18 (నమస్తే తెలంగాణ): సాయి ధరమ్‌తేజ్ హీరోగా సంపత్ నంది దర్శకత్వంలో వస్తున్న గాంజా శంకర్ సినిమాకు పేరు మార్చాలని తెలంగాణ నార్కోటిక్ బ్యూరో పోలీసులు చిత్ర యూనిట్‌కు నోటీసులు పంపారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నాగ వంశీ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇటీవలే యూట్యూబ్‌లో 'గాంజాశంకర్ ఫస్ట్ హై' పేరుతో ఒక వీడియో అప్‌లోడ్ అయ్యింది. ఆ ట్రైలర్‌ను బట్టి చూస్తే ఇందులో హీరో గంజాయి పండించే బిజినెస్ చేస్తున్నాడని అర్థమవుతుంది' అంటూ ఈ నోటీసుల్లో పేర్కొన్నారు. సినిమాలో గంజాయి అనే పదాన్ని తొలగించాలని పేర్కొన్నారు. సినిమా తెరకెక్కిన తర్వాత మాదకద్రవ్యాలకు సంబంధించిన అభ్యంతరకరమైన సన్నివేశాలు ఉంటే ఎన్డీపీఎస్-1985 యాక్ట్ కింద చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సినిమాలో గంజాయి మొక్కలను చూపించడంతోపాటు గంజాయి వాడకాన్ని ప్రోత్సహించే విధంగా సన్నివేశాలు ఉన్నట్టు ఆ వీడియో ద్వారా తమ దృష్టికి వచ్చిందని నార్కోటిక్ అధికారులు పేర్కొన్నారు. 'గాంజా శంకర్' అనే టైటిల్ విద్యార్థులు సహా యువత మీద ప్రభావం చూపే అవకాశం ఉన్నదని, మాదకద్రవ్యాల వాడకం సర్వసాధారణం అని సందేశం ఇచ్చేలా ఉన్న సీన్స్ తొలగించాలని, అసలు గంజాయి అనే పదమే లేకుండా డైలాగులు రాసుకోవాలని నోటీసుల్లో పేర్కొన్నారు. ఈ నోటీసులపై సినిమా యూనిట్ ఎలా స్పందించనుందనేది ఆసక్తికరంగా మారింది. సాయిధరమ్ తేజ్ నటించిన విరూపాక్ష సూపర్‌హిట్‌గా నిలిచిన తర్వాత.. రిలీజ్ అవ్వాల్సిన సినిమా ఇదే కావడంతో దీనిపై ప్రేక్షకుల్లో భారీగానే అంచనాలు ఉన్నాయి.

భారత గెజిట్

అసాధారణ

పార్ట్ II, సెక్షన్.3, సబ్-సెక్షన్ (II)

రోడ్లు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ

(భారత ప్రభుత్వం)

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14, 2024

నోటిఫికేషన్

S.O.701(E). - జాతీయ రహదారుల చట్టం, 1956 (48 ఆఫ్ 1956) సెక్షన్ 3Aలోని సబ్-సెక్షన్ (1) ద్వారా అందించబడిన అధికారాల అమలులో (ఇకపై ఈ చట్టంగా ప్రస్తావించబడింది), కేంద్ర ప్రభుత్వం, ప్రజా ప్రయోజనాలకోసం, దిగువ షెడ్యూల్‌లో ఇవ్వబడిన భూమి యొక్క కచ్చిత వివరణ, భూసేకరణ కోసం (విస్తరించడం/రెండు లేన్‌లు) అవసరమని సంతృప్తి చెందిన తర్వాత నాలుగు లేనింగ్ మొదలైనవి), తెలంగాణ రాష్ట్రంలోని జగిత్యాల జిల్లాలో కి.మీ.68.300 నుండి కి.మీ.88.040 వరకు ఉన్న భూమిలో అర్మూర్ - జగిత్యాల - మంచిర్యాల సెక్షన్ NH-63 యొక్క నాలుగు లేనింగ్ నిర్వహణ, నిర్వహణ మరియు నిర్వహణ (హైదరాబాద్ రోడ్, కోరుట్ల, తెలంగాణ 505326), అటువంటి భూమిని స్వాధీనం చేసుకునే ఉద్దేశాన్ని ఇందుమూలంగా ప్రకటించింది.

పేర్కొన్న భూమిపై ఆసక్తి ఉన్న ఏ వ్యక్తి అయినా, అధికారిక గెజిట్‌లో ఈ నోటిఫికేషన్ ప్రచురించబడిన తేదీ నుండి ఇరవై ఒక్క రోజులలోపు, సెక్షన్ 3Cలోని సబ్-సెక్షన్(1) కింద పేర్కొన్న ప్రయోజనం కోసం అటువంటి భూమిని ఉపయోగించడాన్ని వ్యతిరేకించవచ్చు. చట్టం అన్నారు.

అటువంటి ప్రతి అభ్యంతరం కాంపిటెంట్ అథారిటీ, అంటే రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ మరియు కాంపిటెంట్ అథారిటీ ఫర్ ల్యాండ్ అక్విజిషన్ (CALA), NHAI, కోరుట్ల, జిల్లా జగిత్యాల్, తెలంగాణకు లిఖితపూర్వకంగా తెలియజేయాలి మరియు దాని కారణాలను మరియు కాంపిటెంట్ అథారిటీకి లిఖితపూర్వకంగా తెలియజేయాలి. అభ్యంతరం తెలిపే వ్యక్తికి వ్యక్తిగతంగా లేదా న్యాయవాదుల ద్వారా వినిపించి అవకాశాన్ని ఇవ్వండి మరియు అటువంటి అభ్యంతరాలన్నింటినీ విని తుది తీర్పు మరియు తదుపరి విచారణ చేసిన తర్వాత, ఎవరు ఉంటే, కాంపిటెంట్ అథారిటీ అవసరమని భావించినట్లుగా, ఆర్డర్ ద్వారా, అభ్యంతరాలను అనుమతించండి లేదా అనుమతించండి.

పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 3Dలోని సబ్ సెక్షన్ (2) కింద కాంపిటెంట్ అథారిటీ చేసిన ఏదైనా ఆర్డర్ అంతిమంగా ఉంటుంది. వారి నోటిఫికేషన్ కింద సేకరించాల్సిన భూమికి సంబంధించిన ల్యాండ్ ప్లాన్లు మరియు ఇతర వివరాలు అందుబాటులో ఉన్నాయి మరియు కాంపిటెంట్ అథారిటీ యొక్క పై పేర్కొన్న కార్యాలయంలో ఆసక్తిగల వ్యక్తి తనిఖీ చేయవచ్చు.

షెడ్యూల్

తెలంగాణ రాష్ట్రంలోని జగిత్యాల్ జిల్లాలో NH-63 కి.మీ.68.300 నుండి కి.మీ.88.040 (అర్మూర్ - జగిత్యాల్ - మంచిర్యాల సెక్షన్) వరకు ఉన్న భూభాగంలో నిర్మాణాలతో లేదా లేకుండా సేకరించాల్సిన భూమి యొక్క సంక్షిప్త వివరణ

రాష్ట్రం: తెలంగాణ — జిల్లా: జగిత్యాల

క్ర. సం.	సర్వే/షెడ్ నంబర్	భూమి రకం	భూమి స్వభావం యొక్క స్వభావం	ఎరియా (స్థానిక యూనిట్‌లో)	ఎరియా (హెక్టార్లలో)
తాలూకా: కోరుట్ల					గ్రామం: కోరుట్ల (అర్బన్)
1	1055	ప్రభుత్వం (లావునిపట్టా)	మెట్ట	3540.95 (చదరపు మీటర్)	0.354095
2	1056	ప్రభుత్వం (లావునిపట్టా (కె.కె.))	తడి	1011.7 (చదరపు మీటరు)	0.10117
3	1057	ప్రైవేట్ (పట్టా)	తడి	3237.44 (చదరపు మీటర్)	0.323744
4	1067	ప్రైవేట్ (పట్టా)	తడి	1922.23 (చదరపు మీటర్)	0.192223
5	1068	ప్రైవేట్ (పట్టా)	తడి	607.02 (చదరపు మీటరు)	0.060702
6	1074/1	ప్రభుత్వం (లావునిపట్టా (బి.ఆర్.))	తడి	1922.23 (చదరపు మీటరు)	0.19222
7	1074/2	ప్రభుత్వం (లావునిపట్టా (బి.ఆర్.))	తడి	1618.72 (చదరపు మీటర్)	0.161872
8	1085	ప్రైవేట్ (పట్టా)	తడి	5867.86 (చదరపు మీటర్)	0.586786
9	1086	ప్రైవేట్ (పట్టా)	తడి	101.17 (చదరపు మీటర్)	0.010117
10	1090	ప్రైవేట్ (పట్టా)	మెట్ట	7284.24 (చదరపు మీటర్)	0.728424
11	1091	ప్రైవేట్ (పట్టా)	మెట్ట	1416.38 (చదరపు మీటర్)	0.141638
12	1092	ప్రైవేట్ (పట్టా)	మెట్ట	4957.33 (చదరపు మీటరు)	0.495733
13	1195	ప్రైవేట్ (పట్టా)	మెట్ట	101.17 (చదరపు మీటరు)	0.010117
14	631	ప్రైవేట్ (పట్టా)	తడి	809.36 (చదరపు మీటరు)	0.080936
15	632	ప్రైవేట్ (పట్టా)	తడి	5058.5 (చదరపు మీటర్)	0.50585
16	633	ప్రైవేట్ (పట్టా)	తడి	303.51 (చదరపు మీటర్)	0.030351
17	642	ప్రైవేట్ (పట్టా)	తడి	2832.76 (చదరపు మీటర్)	0.283276
18	643	ప్రైవేట్ (పట్టా)	తడి	2428.08 (చదరపు మీటర్)	0.242808
19	644	ప్రైవేట్ (పట్టా)	తడి	101.17 (చదరపు మీటర్)	0.010117
20	645	ప్రైవేట్ (పట్టా)	తడి	404.68 (చదరపు మీటర్)	0.040468
21	646	ప్రైవేట్ (పట్టా)	తడి	5260.84 (చదరపు మీటరు)	0.526084
22	655	ప్రైవేట్ (పట్టా)	మెట్ట	1618.72 (చదరపు మీటరు)	0.161872
23	656	ప్రైవేట్ (పట్టా)	మెట్ట	1046.8 (చదరపు మీటరు)	0.10468
24	657	ప్రైవేట్ (పట్టా)	మెట్ట	1821.08 (చదరపు మీటరు)	0.182108
25	664	ప్రైవేట్ (పట్టా)	మెట్ట	6879.56 (చదరపు మీటర్)	0.687956
26	665	ప్రభుత్వం (లావునిపట్టా)	మెట్ట	404.68 (చదరపు మీటర్)	0.040468
27	666	ప్రభుత్వం (లావునిపట్టా)	మెట్ట	607.02 (చదరపు మీటర్)	0.060702
28	678	ప్రైవేట్ (పట్టా)	మెట్ట	404.68 (చదరపు మీటర్)	0.040468
29	679	ప్రైవేట్ (పట్టా)	మెట్ట	6980.73 (చదరపు మీటర్)	0.698073
30	680	ప్రైవేట్ (పట్టా)	మెట్ట	13860.29 (చదరపు మీటర్)	1.38603
31	683	ప్రైవేట్ (పట్టా)	మెట్ట	10622.85 (చదరపు మీటరు)	1.06229
32	684	ప్రైవేట్ (పట్టా)	మెట్ట	9105.3 (చదరపు మీటరు)	0.91053
33	687	ప్రైవేట్ (పట్టా)	మెట్ట	6576.05 (చదరపు మీటరు)	0.657605
34	688	ప్రైవేట్ (పట్టా)	మెట్ట	101.17 (చదరపు మీటర్)	0.010117
35	689	ప్రైవేట్ (పట్టా)	మెట్ట	13455.61 (చదరపు మీటర్)	1.34556
36	691	ప్రభుత్వం (లావునిపట్టా)	మెట్ట	9105.3 (చదరపు మీటర్)	0.91053
37	692	ప్రైవేట్ (పట్టా)	మెట్ట	8397.11 (చదరపు మీటర్)	0.839711
38	823	ప్రైవేట్ (పట్టా)	మెట్ట	101.17 (చదరపు మీటర్)	0.010117
39	825	ప్రైవేట్ (పట్టా)	మెట్ట	8700.62 (చదరపు మీటర్)	0.870062
40	826	ప్రైవేట్ (పట్టా)	మెట్ట	7688.92 (చదరపు మీటరు)	0.768892
41	827	ప్రైవేట్ (పట్టా)	మెట్ట	3612.12 (చదరపు మీటరు)	0.361212
42	912/1	ప్రైవేట్ (పట్టా)	మెట్ట	5561.35 (చదరపు మీటరు)	0.556135
43	912/2	ప్రైవేట్ (పట్టా)	మెట్ట	202.34 (చదరపు మీటర్)	0.020234
44	912/3	ప్రభుత్వ	మెట్ట	910.53 (చదరపు మీటర్)	0.091053
45	913/1	ప్రైవేట్ (పట్టా)	మెట్ట	7081.9 (చదరపు మీటర్)	0.70819
46	913/2	ప్రైవేట్ (పట్టా)	మెట్ట	202.34 (చదరపు మీటర్)	0.020234
47	913/3	ప్రైవేట్ (పట్టా)	మెట్ట	809.36 (చదరపు మీటర్)	0.080936
48	917	ప్రైవేట్ (పట్టా)	మెట్ట	1112.87 (చదరపు మీటర్)	0.111287
49	918	ప్రైవేట్ (పట్టా)	మెట్ట	2630.42 (చదరపు మీటరు)	0.263042
50	923	ప్రభుత్వం (P.P.)	మెట్ట	10926.4 (చదరపు మీటరు)	1.09264
51	925	ప్రైవేట్ (పట్టా)	మెట్ట	7284.24 (చదరపు మీటరు)	0.728424
52	926	ప్రైవేట్ (పట్టా)	మెట్ట	6272.54 (చదరపు మీటర్)	0.627254
53	స్ట్రీమ్	గవర్నమెంట్ (స్ట్రీమ్)	స్ట్రీమ్	7385.41 (చదరపు మీటర్)	0.738541
గ్రామం: వెంకటాపూర్					
54	403	ప్రభుత్వం (లావునిపట్టా / కె.కె.)	మెట్ట	809.36 (చదరపు మీటర్)	0.080936
గ్రామం: రుస్తుంపూర్					
55	118	ప్రైవేట్ (పట్టా)	మెట్ట	505.85 (చదరపు మీటర్)	0.050585
56	119	ప్రభుత్వం (P.P.)	మెట్ట	101.17 (చదరపు మీటర్)	0.010117
57	124	ప్రైవేట్ (పట్టా)	మెట్ట	505.85 (చదరపు మీటర్)	0.050585
58	126	ప్రైవేట్ (పట్టా)	మెట్ట	303.51 (చదరపు మీటరు)	0.030351
59	127	ప్రైవేట్ (పట్టా)	మెట్ట	2933.93 (చదరపు మీటరు)	0.293393
60	128	ప్రైవేట్ (పట్టా)	మెట్ట	4147.97 (చదరపు మీటరు)	0.414797
61	129	ప్రైవేట్ (పట్టా)	మెట్ట	1719.89 (చదరపు మీటర్)	0.171989
62	27	ప్రైవేట్ (పట్టా)	మెట్ట	3642.12 (చదరపు మీటర్)	0.364212
63	28	ప్రైవేట్ (పట్టా)	మెట్ట	6778.39 (చదరపు మీటర్)	0.677839
64	29	ప్రైవేట్ (పట్టా)	మెట్ట	2933.93 (చదరపు మీటర్)	0.293393
65	30	ప్రైవేట్ (పట్టా)	మెట్ట	607.02 (చదరపు మీటర్)	0.060702
66	43	ప్రైవేట్ (పట్టా)	మెట్ట	5867.86 (చదరపు మీటర్)	0.586786
67	52	ప్రైవేట్ (పట్టా)	మెట్ట	14265 (చదరపు మీటరు)	1.4265
68	53	ప్రైవేట్ (పట్టా)	మెట్ట	910.53 (చదరపు మీటరు)	0.091053
69	54	ప్రైవేట్ (పట్టా)	మెట్ట	5561.35 (చదరపు మీటరు)	0.556135
70	55	ప్రైవేట్ (పట్టా)	మెట్ట	1618.72 (చదరపు మీటర్)	0.161872
71	60	ప్రైవేట్ (పట్టా)	మెట్ట	5159.67 (చదరపు మీటర్)	0.515967
72	61	ప్రైవేట్ (పట్టా)	మెట్ట	8397.11 (చదరపు మీటర్)	0.839711
73	62	ప్రైవేట్ (పట్టా)	మెట్ట	1719.89 (చదరపు మీటర్)	0.171989
74	63	ప్రైవేట్ (పట్టా)	మెట్ట	202.34 (చదరపు మీటర్)	0.020234
75	74	ప్రైవేట్ (పట్టా)	మెట్ట	1517.55 (చదరపు మీటర్)	0.151755
76	76	ప్రైవేట్ (పట్టా)	మెట్ట	6373.71 (చదరపు మీటర్)	0.637371
77	82	ప్రైవేట్ (పట్టా)	మెట్ట	10015.83 (చదరపు మీటర్)	1.00158
78	83	ప్రైవేట్ (పట్టా)	మెట్ట	3136.27 (చదరపు మీటర్)	0.313627
79	84	ప్రైవేట్ (పట్టా)	మెట్ట	4653.82 (చదరపు మీటర్)	0.465382
80	86	ప్రైవేట్ (పట్టా)	మెట్ట	1719.89 (చదరపు మీటర్)	0.171989
81	87	ప్రైవేట్ (పట్టా)	మెట్ట	6171.37 (చదరపు మీటర్)	0.617137
82	88	ప్రైవేట్ (పట్టా)	మెట్ట	2124.57 (చదరపు మీటరు)	0.212457
గ్రామం: మోహనరావుపేట					
83	453	ప్రైవేట్ (పట్టా)	మెట్ట	2529.25 (చదరపు మీటర్)	0.252925
84	454	ప్రైవేట్ (పట్టా)	మెట్ట	708.19 (చదరపు మీటర్)	0.070819
85	455	ప్రైవేట్ (పట్టా)	మెట్ట	10622.9 (చదరపు మీటర్)	1.